క్లుప్తంగా

రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలి

సిరిసిల్లక్రైం: రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ప్రవర్తించాలని అడిషనల్ ఎస్పీ చంద్రయ్య అన్నారు. సిరిసిల్ల కొత్తచెరువు వద్ద రోడ్డుపై శునకం మృతదేహం ఉండగా అటుగా వెళ్తున్న అడిషనల్ ఎస్పీ తన వాహనాన్ని నిలిపి శునకం మృతదేహాన్ని తీసివేశారు. రోడ్లపై మూగజీవాల మృతదేహాల వల్ల వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలబారిన పడే అవకాశం ఉందన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



బహుమతులు అందజేస్తున్న రామ బీమేశ్వర్

ఎల్లారెడ్డిపేట: క్రీడలు మానసికోల్లాసం కలుగుతుందని మాజీ సర్పంచ్ రామ భీమేశ్వర్ అన్నారు. మండలంలోని రాచర్లబొప్పాపూర్‌లో రామ బీమేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్మారక మండల స్థాయి క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. మూడురోజుల పాటు నిర్వహించిన ఈ పోటీల్లో ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ పోటీల్లో విన్నర్‌గా వినీత్ జట్టు, రన్నర్‌గా నరేశ్ జట్టు గెలుపొందాయి. విజేతలకు రామ బీమేశ్వర్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోయినపల్లి: మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వేణుగోపాల్, సెస్‌డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, నాయకులు పులి లక్ష్మీపతి, భీంరెడ్డి మహేశ్‌రెడ్డి, సంబ లక్ష్మీరాజం, సురేందర్‌రెడ్డి, బోయిని ఎల్లేశ్, పిట్టల రమేశ్, మోహన్, ఎండీ.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని రాచర్లబొప్పాపూర్‌కు చెందిన జల్లి సత్యం బైక్‌పై వెళ్తుండగా బైపాస్ రోడ్డు వద్ద వెనుక నుంచి కారును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సత్యం తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్సకోసం అతడిని చికిత్స కోసం అతడిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

పిడుగుపాటుతో గేదె మృతి

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలంలోని వెంకటాంపల్లిలో ఆదివారం పసునూరి పర్శరాములు అనే రైతుకు చెందిన గేదె మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం బాధితుడికి పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాగా మర్రిపల్లిలో తాటిచెట్టుపై పిడుగుపడడంతో చెట్టు కాలిపోయినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

తలకిందులుగా జాతీయ జెండా



తంగళ్లపల్లి: రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. ముస్తాబాద్ మండలం మద్దికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ప్రాధానోపాధ్యాయుడు సుధాకర్ జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేశారు. పతాక ఆవిష్కరణ అనంతరం కూడా గుర్తించకుండా అలాగే వదిలి వెళ్లడంపై పలువురు విమర్శిస్తున్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సీఐ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఎల్లారెడ్డిపేట సర్కిల్ కార్యాలయంలో ఆదివారం సీఐ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాన్ని మారుమూల గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో ఆర్థోపెడిక్, గైనాకాలజీ, ఆప్తమాలజీ, డెంటల్ సమస్యలు, జనరల్ సర్జన్, కార్డియాలజిస్ట్‌తో పాటు ఇతర వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. వైద్య శిబిరానికి రోగులను తరలించేందుకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలన్నారు



వేములవాడ : అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఆదివారం జిల్లాకేంద్రంతోపాటు సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లు, ఎంపీడీవో కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పించారు. జెడ్పీ కార్యాలయం, ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు ఆఫీస్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ అరుణ జెండా ఆవిష్కరించారు. సిరిసిల్ల గాంధీచౌక్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, జెండాను ఆవిష్కరించారు. కలెక్టరేట్ సమీపంలోని క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, తంగళ్లపల్లి మండలం మండెపల్లిలోని వృద్ధుల ఆశ్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా కోర్టులో జడ్జి ఎన్.ప్రేమలత, రాజన్న ఆలయంలో ఈవో రామకృష్ణ, బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో జూనియర్ సివిల్ జడ్జి కె.సృజన, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



సిరిసిల్ల: ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో జెండావందనం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ అరుణ



ముస్తాబాద్‌లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సెస్ డైరెక్టర్, నాయకులు



తంగళ్లపల్లి : వృద్ధాశ్రమంలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం



బోయినపల్లి: పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న తహసీల్దార్ పుష్పలత



వీర్నపల్లి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ ఉమారాణి



కోనరావుపేట: పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



వేములవాడ: మున్సిపల్ కార్యాలయంలో..



బోయినపల్లి: జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎంపీపీ వేణుగోపాల్, తదితరులు



చందుర్తి: మండల పరిషత్ కార్యాలయంలో ఆవిర్భావ సంబరాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు



వేములవాడరూరల్: ఎదురుగట్లలో కాంగ్రెస్ కార్యాలయం వద్ద వేడుకల్లో పాల్గొన్న మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్



ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు



తనిఖీ చేస్తున్న ఏవో, ఏఎస్సై

కోనరావుపేట: గ్రామాల్లో నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని మామిడిపల్లిలో ఫెర్టిలైజర్ దుకాణాలను ఆదివారం తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లో మందులు, ఎరువుల వివరాల బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ.. దుకాణాల్లో విక్రయించిన విత్తనాలు, ఎరువులకు సంబంధించి రైతులకు రసీదులు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా నకిలీ విత్తనాలను సరఫరా చేసినా, విక్రయించినా పోలీసులకు సమాచారం ఇస్తే వారిపై పీడీయాక్ట్ నమోదు చేస్తామన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి వెంకట్రామమ్మ ఉన్నారు.



ఘనంగా పోచమ్మ బోనాలు

బోయినపల్లి: మండలంలోని మల్లాపూర్‌లో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య మహిళలు నెత్తిన బోనాలతో ఆలయానికి తరలివెళ్లారు. అ నంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొ క్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని వేడుకున్నారు

భక్తుడి ఫోన్ ఎత్తుకెళ్లిన దొంగ

- లొకేషన్‌తో వెంబడించి పట్టుకున్న కానిస్టేబుల్



దొంగ పట్టుకున్న కానిస్టేబుల్ గోపాల్

సిరిసిల్లక్రైం: ఆలయానికి దర్శనానికి వచ్చిన ఓ భక్తుడి ఫోన్‌ను దొంగ ఎత్తుకెళ్లగా లొకేషన్‌ను గుర్తించి సెల్‌ఫోన్ దొంగను పోలీసులు గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే... వివరాల్లోకి వెళ్తే.. వేములవాడ అర్బన్ పరిధిలోని అగ్రహారం ఆంజనేయ స్వామివారి ఆలయానికి సిద్దిపేటకు చెందిన ఓ కుటుంబం శనివారం రాత్రి దర్శనం కోసం వచ్చారు. దర్శనం అనంతరం నిద్రకు ఉపక్రమించిన తర్వాత వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను దొంగ ఎత్తుకెళ్లాడు. ఆదివారం ఉదయం ఫోన్ పోయినట్లు గుర్తించి వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సిరిసిల్లలో ఫోన్ ఉన్నట్లు పోలీసులు లొకేషన్ గుర్తించారు. కానిస్టేబుల్ గోపాల్ తంగళ్లపల్లి మండలం మండపల్లికి చెందిన తేజవద్ద ఫోన్ ఉన్నట్లు గుర్తించాడు. కానిస్టేబుల్‌ను చూసిన దొంగ పరుగులు తీయగా కానిస్టేబుల్ గోపాల్ వెంబడించి అతడి వద్ద ఉన్న ఫోన్‌ను లాక్కొన్నాడు. అనంతరం పోలీసులు దొంగను అదుపులోకి తీసుకున్నారు.



చందుర్తి: సమావేశమైన పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఎల్లారెడ్డిపేట: నలభై ఏళ్లక్రితం ఉన్నత విద్య కోసం విడిపోయిన వారంతా జీవితంలో స్థిరపడిన తర్వాత కలుసుకున్నారు. ఎల్లారెడ్డిపేట హైస్కూల్‌లో 1982–83 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. పాఠశాలలో గడిపిన రోజులను గుర్తు తెచ్చుకున్నారు. సమ్మేళనానికి హాజరైన వారికి మెమోంటోలు అందజేశారు. రాధాకృష్ణ, బండారి బాల్‌రెడ్డి, శ్రీగాథ అశోక్, బందారపు బాల్‌రెడ్డి, రామ్, సురేష్, లక్ష్మారెడ్డి, గుండాడి రాంరెడ్డి, తీగల రాజేశ్ గౌడ్, ఇంద్రాసేనారెడ్డి, బచ్చు ఆంజనేయులు, రాపెల్లి దేవాంతం, దుమాల శంకర్, దేవదాస్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2001–02లో పదో తరగతి చదివిన విద్యార్థులు సమ్మేళనం ఆదివారం పాఠశాలలో నిర్వహించారు. అప్పటి పాత జ్ఞాపకాలను నెమరవేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులకు సన్మానాలు చేసి సంబరాలు చేసుకున్నారు. అందరూ ఒకే వేదిక వద్దకు చేరుకుని తమ జ్ఞాపకాలను ముచ్చటించుకుని సంతోషంగా గడిపారు.

కోనరావుపేట: మండలంలోని మరిమడ్లలో పూర్వ విద్యార్థులు సమావేశమయ్యారు. మరిమడ్ల ఉన్నత పాఠశాలలో 2006–07 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఒక్కచోట సమావేశమై పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.



ఎల్లారెడ్డిపేట: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మినీస్టేడియం నిర్మాణం పూర్తయ్యేనా?

- పదేళ్లుగా సా...గుతున్న స్టేడియం పనులు
- అసంతృప్తిగా క్రీడాకారులు
- త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి



మధ్యలోనే నిలిచిన మినీ స్టేడియం పనులు

వేములవాడ అర్బన్: గ్రామీణ ప్రాంత క్రీడాకారుల కోసం ఈ ప్రాంతంలో అనువైన ఆటస్థలాలు లేకపోవడంతో ఇబ్బందిగా మారింది. దీంతో క్రీడాకారుల కోసం అప్పటి ప్రభుత్వం మినీస్టేడియం మంజూరు చేయగా నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ స్టేడియం పనులు పూర్తయితే ఆటస్థలం అందుబాటులో ఉంటుందని క్రీడాకారులు సంబరపడ్డారు. కానీ సుమారుగా పదేళ్లనుంచి మినీస్టేడియం నిర్మాణ పనులు సాగుతుండటంతో పనులను పూర్తి చేస్తారోనని కక్రీడాకారుల్లో సందిగ్ధం నెలకొంది. ఏళ్లుగా స్టేడియం నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో క్రీడాకారులు, ఈ ప్రాంత ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాఉరు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని మినీస్టేడియం పనులు పూర్తిచేస్తే బాగుంటుందని ప్రయోజనం ఉంటుందని క్రీడాకారులు కోరుతున్నారు.

2014లో ప్రారంభం

వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి శివారులోని ఐదెకరాల విస్తీర్ణంలో గ్రామీణ ప్రాంత క్రీడాకారుల కోసం 2014, జూలై13న అప్పటి ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు, శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి చేతులమీదుగా రూ.2.10 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారు. అప్పటినుంచి ప్రారంభమైన మినీ స్టేడియం పనులు సగం పూర్తికాగానే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మధ్యలోనే నిలిచిపోయాయి. గతేడాది క్రితం మళ్లీ రూ.5 కోట్లు నిధులు మంజూరుకావడంతో మళ్లీ కొన్ని పనులు చేశారు. ఇటీవల మళ్లీ మధ్యలోనే పనులు ఆగిపోయాయి.

చేయాల్సిన పనులివే..

మినీ స్టేడియంలో క్రీడాకారుల కోసం ఆట స్థలం, క్రీడాకారులు తిలకించేందుకు హాల్ నిర్మాణ పనులు, ఇండోర్ స్టేడియం, సిబ్బంది కార్యాలలయం, క్రీడాకారులకు స్నానగదులు చేయాల్సి ఉంటుంది. ఈ పనులన్నీ పూర్తయితే క్రీడాకారులకు స్టేడియం అందుబాటులోకి వస్తుంది.

పనులు పూర్తిచేయాలి



మినీస్టేడియం పనులు ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నాయి. పనులు ప్రారంభమైన నుంచి ఎప్పుడు మధ్యలోనే నిలిచిపోతున్నాయి. గ్రామీణ క్రీడాకారుల కోసం నిర్మిస్తున్న మినీ స్టేడియం నిర్మాణ పనులను ఇప్పటికైనా అధికారులు త్వరగా పూర్తిచేయాలి.

\- నాంపల్లి అరవింద్, క్రీడాకారుడు, సంకెపల్లి

పదేళ్లుగా జరుగుతున్నాయి



క్రీడాకారుల కోసం మినీస్టేడియం నిర్మాణం జరుగుతుండటంతో సంబరపడ్డాం. దాదాపు పదేళ్లుగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇంకా ఎన్నిరోజులు సాగుతాయో తెలియదు. స్టేడియం అందుబాటులోకి వస్తుందా లేదోనన్న అభిప్రాయాలున్నాయి.

\- నాగుల కార్తీక్, క్రీడాకారుడు, తిప్పాపూర్

త్వరలోనే ప్రారంభిస్తాం

కొంతకాలంగా నిలిచిన మినీస్టేడియం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. స్టేడియం ఆవరణలో మొరంపోసి చదును చేశాం. ఇటీవల మళ్లీ నిలిచాయి. త్వరలోనే పనులు పూర్తిచేసి సేడియాన్ని క్రీడాకారులకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటాం.

\- శ్రీకాంత్, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఏఈ

ఉత్తమ సేవా పతకం అందజేత

సిరిసిల్ల క్రైం: సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను బెటాలియన్ కమాండెంట్ ఎస్. శ్రీనివాస రావు జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సదర్భంగా ఆర్ఐ నారాయణకు ఉత్తమ సేవా పతకాన్ని ప్రదాం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ట్రాక్టర్

- ఇద్దరికి గాయాలు

తంగళ్లపల్లి: విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి ట్రాక్టర్ బోల్తాపడింది. ఈ ఘటన ఆదివారం ఇల్లంతకుంట మండలకేంద్రంలో చోటుచేసుకోగా ట్రాక్టర్ ఉన్న ఇద్దరు యువకులు కోటేశ్ (20), వసంత్ (28)కు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను 108లో ఆస్పత్రికి తరలించారు. ఇల్లంతకుంట పోలీసులు ప్రమాదంపై దర్యాప్తు చేపట్టారు.

ఆర్థికసాయం అందజేత

రుద్రంగి: మండలకేంద్రానికి చెందిన చెప్యాల సాయమ్మ అనే వృద్ధురాలు ఇటీవల వడదెబ్బతో మృతిచెందింది. ఆదివారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండల నాయకులు పరామర్శించి రూ. 10వేలు ఆర్థికసాయం అందజే శారు. ఇక్కడ జెడ్పీటీసీ గట్ల మీన య్య, డీసీసీ కార్యదర్శులు ఉన్నారు.